ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

14-6-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 135 పేజీలు: 8+4 వెల: 6.50


ఉగ్రమూకల ఏరివేతకు కార్యాచరణ: ప్రధాని

ఎన్నికల్లో ఓడిన మాజీలు రాజ్యసభకు

5లో

## రూ.190.14 కోట్లతో 'అగ్నిమాపకం' బలోపేతం



### ఆధునిక వాహనాల కొనుగోలు: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్13:** ఆధునిక కాలంలో ఎదురవుతున్న సవాళ్లకు అనుగుణంగా అగ్నిమాపక శాఖను బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం సన్నద్ధమైనట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. బహుళ అంతస్తుల భవనాలు,పరిశ్రమల్లో అగ్నిప్రమాదాలతో పాటు ఇతర విపత్తుల సమయంలో తక్షణమే స్పందించేందుకు వీలుగా నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఆధునాతన పరికరాలను వినియోగించుకోవాల్సి ఉంటుందని, ఈ మేరకు రూ.190.14 కోట్లతో శాఖను బలోపేతం చేసేందుకు చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కార్యాలయం గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ గ్లోబల్ సిటీగా గుర్తింపు పొందడంతో 100 నుంచి 200 మీటర్లపై బడిన బహుళ అంతస్తుల భవనాల నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. అంత ఎత్తు భవనాల్లో ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు సంప్రదాయ పద్ధతుల్లోని వాహనాలు, సామాగ్రితో సహాయక చర్యలు చేపట్టడం కష్టమని తెలిపారు. అలాగే పరిశ్రమలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రమాదాల సమయంలోనూ వేగంగా సహాయక చర్యలు చేపట్టేందుకు ఆధునిక యంత్రాలు అవసరం. వీటిన్నంటినీ గుర్తించిన తమ ప్రభుత్వం అగ్నిమాపక శాఖను బలోపేతం చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. దేశ ఆర్థిక చోదక శక్తిగా ఉన్న ఐదు నగరాల్లో హైదరాబాద్ ఉన్నందున నగరం అవసరాలకు అనుగుణంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులను రాబట్టాలని శాఖ >>2

# కెసిఆర్‌కు ఇడి నోటీసు?



## గొర్రెల పథకం పంపిణి అక్రమాలపై ఇడి కేసు నమోదు

## రూ.700 కోట్ల స్కాం జరిగినట్లు ఎసిబి గుర్తింపు

## మనిలాండరింగ్ చట్టం కింద విచారణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్13:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) షాక్ ఇచ్చింది. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాల ఆరోపణలపై ఈడీ రంగంలోకి దిగింది. గొర్రెల పంపిణీ పథకంలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఆరోపణలపై ఈడీ కేసు నమోదు చేసింది. ఈమేరకు కెసిఆర్‌కు కూడా నోటీసులు ఇచ్చినట్లు తెలుస్తోంది. గొర్రెల పంపిణీలో అక్ర మాలపై ఈడీ తీవ్రంగానే ఫోకస్ పెట్టింది. మనీ లాండరింగ్ నిరోధక చట్టం(పిఎంఎల్ఏ) కింద విచారణ చేపట్టేందుకు సన్నద్ధమైంది. పిఎంఎల్ఏ చట్టం కింద కేసు నమోదు చేసింది. గొర్రెల స్కామ్‌పై విచారణ చేపట్టనున్నామని, విచారణలో భాగంగా తమకు అవసరమైన వివ రాలను సమర్పించాలని తెలంగాణ స్టేట్ షీప్ అండ్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కోఆపరేటీవ్ ఫెడరేషన్ లిమిటెడ్ ఎండికి ఈడీ జోనల్ ఆఫీస్ నోటీసులు ఇచ్చింది. ఈ పథకానికి సంబంధించిన పూర్తి సమాచారం ఇవ్వాలని ఈడీ అధికారులు నోటీసుల్లో పేర్కొ న్నారు. తెలంగాణలో గొర్రెల కొనుగోలులో రూ.700 కోట్ల స్కామ్ జరిగినట్లు ఏసీబీ గుర్తించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఈ గొర్రెల కొనుగోలు వ్యవహారంపై ఈడీ దృష్టిసారించింది. ఏసీబీ కేసు ఆధారంగానే మనీలాండరింగ్ >>2

**కెసిఆర్‌పై ఇడి కెసు నమోదు -ఎంపి రఘునందన్‌రావు** 7లో



గురువారం అశ్వాపురం మండలంలో సీతారామ హెడ్ రెగ్యులేటరీ పనులను పరిశీలించిన డిప్యూటీ సిఎం భట్టి. చిత్రంలో మంత్రులు తుమ్మల, పొంగులేటి

## 1.20 లక్షల ఎకరాలకు గోదావరి నీరు

### ఆగస్టు 15 నాటికి అందిస్తాం: డిప్యూటీ సిఎం భట్టి

### గత ప్రభుత్వం రీడిజైన్ చేసి నిధులు దుర్వినియోగం చేసిందని ఆరోపణ

### ప్రాజెక్టు పనులు పరిశీలించిన మంత్రులు ఉత్తమ్, తుమ్మల, పొంగులేటి

**భద్రాద్రికొత్తగూడెం, ప్రభాతవార్త, ప్రతినిధి:** ఆగష్టు 15నాటికి ఏన్కూరు లింకు కెనాల్‌ను పూర్తి చేసి లక్షా ఇరవై వేల ఎకరాలకు ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం గోదావరి నీళ్ళను అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో కలిసి భద్రాద్రికొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అమ్మగారిపల్లి వద్ద ఉన్న సీతారామహెడ్ రెగ్యులేటరీ పనులను, అక్కడ ఉన్న వ్యూపాయింట్ వద్ద ఏర్పాటు నుంచి సీతారామా లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌస్ -1 వద్దకు చేరుకుని పంప్‌హౌస్ పనులను పరిశీలించిన అనంతరం పవర్ సప్లైను ప్రారంభించారు. ఆ తరువాత పంప్ హౌస్ -3 వద్దకు చేరుకుని ప్రాజెక్టు పురోగతిపై అధికారులతో సమీక్షించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇప్పటివరకు జరిగిన ప్రాజెక్టు పనులు, కొనసాగుతున్న కెనల్స్ పనులు, భూ సేకరణ, ప్రాజెక్టు పూర్తి కావాల్సిన నిదులు ఎదురవుతున్న సమస్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు మంత్రులకు వివరించారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేవలం రూ.2654కోట్లతో పూర్తయ్యే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను సీతారామ ప్రాజెక్టుగా రీడిజైన్ చేసి రూ.20వేల కోట్లుకు పెంచి గత ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. దశాబ్ధ పాలనలో సీతారామ ప్రాజెక్టుపై రూ.8వేల కోట్లను ఖర్చు పెట్టిన గత ప్రభుత్వం ఒక్క ఎకరానికి కూడా త్రాగు నీరు ఇవ్వలేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్షలు చేశామన్నారు. సీతారామ ప్రాజెక్టు పూర్తి చేయడానికి సమీక్షించనున్నారు. సీతారామ ప్రాజెక్టుకు ఎన్ఎస్పీఎల్ కెనాల్‌కు లింకు చేయడానికి 9 కిలోమీటర్లు ఉన్న ఏన్కూర్ లింక్ కెనాల్‌ను పూర్తి చేయడానికి రూ.72 లక్షలు మంజూరు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముందు ఈ పనులను సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వైరాకు వచ్చి శంకుస్థాపన చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదేవిధంగా పంప్స్ ట్రయల్ రన్ చేయడానికి కావాల్సిన పవర్ సప్లై కోసం నిధులు ఇచ్చామన్నారు. పంప్స్ ట్రయల్ రన్ ప్రాసెసింగ్ కొనసాగుతుందని చెప్పారు. ఏన్కూరు లింకు కెనాల్‌ను రాజీవ్‌కెనాల్‌గా నామకరణం చేస్తున్నట్టు వెల్లడించారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ పంపణ హౌస్ 1,2,3 డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ పనులు తొందరలోనే మొదలు పెడతామని వెల్లడించారు. ప్రణాళిక లేకుండా అనాలోచితంగా ఇరిగేషన్ >>2



గురువారం అమరావతిలో ఏపి సిఎంగా బాధ్యతలు స్వీకరిస్తున్న చంద్రబాబు

## డిఎస్సీపై తొలిసంతకం

### ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్నా క్యాంటిన్ల పునరుద్ధరణ, పెన్షన్ల పెంపు, నైపుణ్య గణనపై కూడా సంతకాలు చేసిన ఎపి సిఎం చంద్రబాబు

### ముఖ్యమంత్రికి భారీగా స్వాగతం పలికిన రైతులు

**విజయవాడ,జూన్13,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాగ్రహానికి గురైన ఎంతటి వారైన కాలగతిలో కలిసిపోవాల్సిందేనని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.ప్రజలు తనపై అపార నమ్మకంతో ఇచ్చిన అధికార బాధ్యతలను అత్యంత అంకితభావంతో నిర్వహిస్తానని స్పష్టం చేసారు.ముఖ్యమంత్రిగా నిన్న ప్రమాణ స్వీకారం చేసిన చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం 4.41 గంటలకు సచివాలయంలోని మొదటి బ్లాక్‌లోని తన చాంబర్‌లో వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజలు చేసి బాధ్యతలు చేపట్టారు.ఆయన ఈ సందర్భంగా ఆయన ఎంతో ఉత్సాహంగా కన్పించారు.ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించడానికి వెలగపూడి సచివాలయానికి ప్రత్యేక వాహనంలో ఉండవల్లి నుంచి బయలుదేరారు.దారి పొడువున >>2



## మేడిగడ్డపై రెండు వారాల్లో మధ్యంతర నివేదిక

### నిపుణుల కమిటీని ఆదేశించిన జస్టిస్ పిసి ఘోష్

### ఆకస్మిక పర్యటనలు జరపడానికి సిద్ధం

### బ్యారేజీ వద్ద ఎక్కువ నీటి నిల్వతోనే సమస్య: కమిటీ సభ్యులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్13:** కాళేశ్వరం ప్రాజెక్టులోని బ్యారేజీల నిర్మాణంపై విచారణ ప్రక్రియ కొనసాగుతోంది. మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావుకు నోటీసులు ఇచ్చేందుకు కాళేశ్వరం కమిషన్ కసరత్తు చేస్తోంది. హరీశ్‌ను జూలై రెండో వారం లేదా ఆ తర్వాత విచారణకు కమిషన్ పిలవనున్నట్లు సమాచారం. అఫిడవిట్ విచారణ పూర్తయిన తర్వాత ప్రజాప్రతినిధులను, ముందు మాజీ ఇరిగేషన్ మంత్రిని, తర్వాత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ పిలువనున్నారు. టెక్నికల్ అంశాలు పూర్తిగా సిద్ధమైన తర్వాతే ప్రజాప్రతినిధులకు కమిషన్ నోటీసులు ఇవ్వనుంది. మేడిగడ్డ సహా కాళేశ్వరం ఆనకట్టలపై రెండు వారాల్లోపు మధ్యంతర నివేదిక ఇవ్వాలని నిపుణుల కమిటీని జస్టిస్ పీసీ ఘోష్ ఆదేశించారు. మూడు ఆనకట్టలకు సంబంధించిన అంశాలపై విచారణ జరుపుతున్న కమిషన్ గురువారం నిపుణుల కమిటీతో సమావేశమైంది. ఇప్పటికే మేడిగడ్డ,అన్నారం,సుందిళ్ల ఆనకట్టలను సందర్శించిన కమిటీ సభ్యులు వారి పరిశీలన, అధ్యయనంలో గుర్తించిన అంశాలను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు వివరించారు. సాంకేతికపరమైన అంశాలు,అంతర్జాతీయ పరంగా అవలంభించే విధానాలను తెలిపారు. బ్యారేజీలుగా నిర్మించి ఎక్కువ నీటిని నిల్వ చేయడం వల్లే సమస్య తలెత్తిందని వారు కమిషన్‌కు చెప్పినట్లు సమాచారం. ఈ పరిశీలన ఆధారంగా రెండు వారాల్లోగా మధ్యంతర నివేదిక ఇవ్వాలని, ఆ తర్వాత పూర్తి నివేదిక ఇవ్వాలని నిపుణుల కమిటీకి జస్టిస్ పీసీ ఘోష్ స్పష్టం చేశారు. గురువారం హైడ్రాలజీ విభాగానికి చెందిన ఇంజనీర్లను కమిషన్ విచారణ చేసింది. వారిని కూడా అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అఫిడవిట్లు అన్నీ వచ్చిన తర్వాత పరిశీలించిన అనంతరం బిఆర్కేఆర్ భవన్‌లోని బహిరంగ విచారణ చేసేందుకు జస్టిస్ పీసీ ఘోష్ సిద్ధమవుతున్నారు. అఫిడవిట్ల పరిశీలన అనంతరం సంబంధం ఉన్న వారికి నోటీసులు ఇచ్చేందుకు కమిషన్ సిద్ధమవుతోంది. సాంకేతిక అంశాల అనంతరం ఆర్థిక అంశాలపై కమిషన్ దృష్టి సారించనుంది. ఆనకట్ట నిర్మాణ అంచనాలు, రుణాలు,వడ్డీ రేట్లు, తదితరాలపై విచారణ చేయనున్నారు. అటు కొంత మంది వ్యక్తుల నుంచి,ఇతర మార్గాల్లో కూడా కమిషన్ సమాచారాన్ని సేకరిస్తోంది. విజిలెన్స్ విభాగం ఇచ్చిన మధ్యంతర నివేదిక సమర్పించాలని గతంలోనే కమిషన్ ఆదేశించినా >>2



## గ్రేస్ మార్కులు తొలగిస్తాం

### వారికి మళ్లీ పరీక్ష

### నీట్‌పై సుప్రీంకు చెప్పిన్ ఎన్టీఎ

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా వైద్య విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్)-2024 యూజీ కోర్సు ప్రవేశ పరీక్షలో అక్రమాలు చోటుచేసుకున్నట్టు ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో కేంద్ర కీలక నిర్ణయం తీసుకుంది. నీట్ ఫలితాల్లో 1563 మందికి అభ్యర్థులకు ఇచ్చిన గ్రేస్ మార్కులను తొలగిస్తామని సుప్రీంకోర్టుకి తెలిపింది. వారికి >>2



## అరుణాచల్ సిఎంగా పెమాఖండూ

**ఇటానగర్, జూన్ 13:** అరుణాచల్ బిజెపి శాసనసభా పక్ష నేతగా పెమా ఖండూఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో గురువారం ఆయన అరుణాచల్ ప్రదేశ్‌ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారంచేసారు. గవర్నర్ లెఫ్టినెంట్ ఝునరల్ కెటి పర్నాయక్ పెమాఖండుచేత ప్రమాణంచేయించారు. రాజధాని ఇటానగర్‌లోని దోర్జీ ఖండూ కన్వెన్షన్ హాలులో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవంలో పలువురు మంత్రులు కూడా ప్రమాణస్వీకారంచేసారు. రాష్ట్ర డిప్యూటి సిఎంగా చౌనా మీన్ ప్రమాణంచేసారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్రమాజీ మంత్రి రవిశంకర్‌ప్రసాద్, అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ, సిక్కిం ముఖ్యమంత్రి ప్రేమ్‌సింగ్ తమాంగ్ తదితరప్రముఖులు పెమా ఖండూ ప్రమాణస్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. కొత్తకేబినెట్‌లో ఎనిమిది మంది కొత్తవారికి స్థానం కల్పించారు. వారిలో మాజీ సీఎం సతీమణి దాసంగ్లు పుల్ కూడా ఉన్నారు. ఆ తర్వాత వారికి పోర్టుఫోలియోలు >>2

## డిఎస్సీ పరీక్ష అర్హతల్లో సడలింపు

### స్కూల్ అసిస్టెంట్‌కి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 40 శాతం మార్కులకు అవకాశం

### సవరణ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

### 20 వరకు ఉన్న దరఖాస్తు గడువు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో ఖాళీగా ఉన్న 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ(డీఎస్సీ) నిర్వహించనున్న పరీక్షలకి దరఖాస్తు చేసుకోవడానికి అర్హతల్లో సడలింపులు ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సడలింపులకి సంబంధించిన జీవో నంబర్ 14ను విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరి 29న డీఎస్సీ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. అందులో స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) పోస్టుకి దరఖాస్తు చేసుకునే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకి డిగ్రీ, పీజీ కోర్సుల్లో 45 శాతం మార్కులు వచ్చి ఉండాలని నిబంధనను చేర్చారు. ఆ నిబంధనను కాస్త సడలిస్తూ ఇప్పుడు ఎస్సీ, ఎస్టీ, బీసీలకి 40 శాతం మార్కులు వచ్చినా దరఖాస్తుకి అవకాశం కల్పించారు. అలాగే బీఈడీలో అర్హత మార్కులంటూ ఏమీ లేవని పేర్కొంది. స్కూల్ అసిస్టెంట్(ఫిజికల్ ఎడ్యుకేషన్)కి సంబంధించి కూడా ఫిజికల్ ఎడ్యుకేషన్ డిగ్రీలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకి 45 శాతం మార్కులు కాకుండా 40 శాతం మార్కులకి అవకాశం కల్పించారు. అలాగే ఏదైనా నేషనల్‌లోనూ, లేదా ఇంటర్ యూనివర్సిటీ స్పోర్ట్స్, గేమ్స్, అథ్లెటిక్స్‌లో పాల్గొన్న అర్హులుగా ప్రకటించారు. డిగ్రీ కోర్సులో 50 శాతం మార్కులు కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలకి 45 శాతం మార్కులు వచ్చిన వారు కూడా అర్హులుగా ప్రకటించారు. అలాగే లాంగ్వేజ్ >>2




లాసెట్ ఫలితాలను విడుదల చేస్తున్న ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి తదితరులు

## లాసెట్‌లో 72.66% అర్హత

### అందుబాటులో 8180 సీట్లు

### బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా అనుమతి అనంతరం కౌన్సెలింగ్

### ఉన్నత విద్యా మండలి చైర్మన్ లింబాద్రి

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని లా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్-2024లో 72.66 శాతం మంది అభ్యర్థులు అర్హత సాధించారు. లాసెట్-2024 ఫలితాలను గురువారం విడుదల చేశారు. లాసెట్‌లో 72.66 శాతం మంది అర్హత సాధించారు. రాష్ట్రంలో 3, 5సంవత్సరాల లా కోర్సుతోపాటుఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి 8180 సీట్లు అందుబాటులో ఉన్నాయి. లాసెట్-2024, పీజీలాసెట్-2024 ఫలితాలను తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి గురువారం ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్లు ప్రొఫెసర్ వెంకటరమణ, ప్రొఫెసర్ >>2



# తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డితో జపాన్ రాయబారి భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 13:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జపాన్ రాయబారి సుజకి హిరోషి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలు,ప్రభుత్వ ప్రాధాన్యతారంగాలు,ఉపాధి కల్పన తదితర అంశాలపై వారి మధ్య చర్చ జరిగింది. ఇందుకు సంబంధించి సిఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌వేదికగా ట్వీట్ చేశారు. జపాన్ రాయబారి మర్యాద పూర్వకంగా తనను కలిసినట్లు పేర్కొన్నారు. కాగా, తర్వాత సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో జపాన్ రాయబారి సుజకి హిరోషి సమావేశమయ్యారు.

**ముఖ్యమంత్రిని కలిసిన కమ్మ సామాజికవర్గ ప్రతినిధులు**

అంతకు ముందు తెలంగాణ కమ్మ సామాజిక వర్గం ప్రతినిధులు సిఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే, తమ సామాజికవర్గ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం ఇచ్చారు. కమ్మ సామాజిక వర్గ ప్రతినిధుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి సారిస్తుందని సిఎం హామీ ఇచ్చారు.

# ముగిసిన ఎస్ఎస్‌సి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

## సోమవారం నుంచి మూల్యాంకనం ప్రారంభం

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మార్చిలో నిర్వహించిన 10వ తరగతి వార్షిక పరీక్షల్లో ఫెయిలైన విద్యార్థుల కోసం నిర్వహించే అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారంతో ముగిశాయి. ఈ నెల 3 నుంచి పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 51,237 మంది దరఖాస్తు చేసుకున్నారు. వారి కోసం రాష్ట్ర వ్యాప్తంగా 170 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలను నిర్వహించనున్నారు. అయితే ఫస్ట్ లాంగ్వేజ్(కంపోజిట్ కోర్సు) పరీక్షని మాత్రం ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.50 వరకు నిర్వహించగా.. మిగిలిన పరీక్షలను 9.30 నుంచి 12.30 వరకు యథావిధిగా నిర్వహించారు. సైన్స్ పరీక్షను మాత్రం రెండు రోజులపాటు నిర్వహించారు. సైన్స్ పరీక్షలోని పార్ట్-1 ఫిజికల్ సైన్స్‌ను ఒక రోజు ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించగా .. రెండో రోజు పార్ట్-2 బయాలజికల్ సైన్స్‌ను ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించారు. ఈ నెల 10వ తేదితో ప్రధాన పరీక్షలు ముగియగా.. గురువారంతో పరీక్షలన్నీ ముగిశాయి. పరీక్షలకి 88 శాతం మంది విద్యార్థులు హాజరయ్యారు. సోమవారం నుంచి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం కానుంది.

# లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన సిసిఎస్ ఇన్‌స్పెక్టర్



పోలీసుల అదుపులో ఇన్‌స్పెక్టర్ సుధాకర్

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పోలీస్ ఇన్‌స్పెక్టర్ నేరుగా దొరికిపోయిన ఘటన బషీర్‌బాగ్‌లోని నగర సెంట్రల్ క్రైమ్ స్టేషన్(సీసీఎస్)లో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే, చామకూరి సుధాకర్ నగర సీసీఎస్ పరిధిలో ఆర్థిక నేర విభాగంలో డిటెక్టివ్ పోలీస్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నాడు. సికిందరాబాద్‌కు చెందిన మణిరంగస్వామి అనే వ్యక్తిపై సీసీఎస్‌లో నమోదయిన కేసును తారుమారు చేయడానికి రూ.3 లక్షలు లంచం తీసుకుంటూ గురువారం ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు.

గతంలో కూడా నిందితుడు విధినిర్వహణలో తప్పుదారులు తొక్కగా, తాజాగా చేసిన అవినీతితో నేరుగా దొరికిపోయాడు. తొలుత రూ.15 లక్షలు లంచం డిమాండ్ చేసిన ఇన్‌స్పెక్టర్ సుధాకర్, రూ.5లక్షలు అడ్వాన్స్ తీసుకోవడానికి ఒప్పుకున్నాడు. కాగా అడ్వాన్స్ డబ్బుల్లో మూడు లక్షలు సిద్ధంగా ఉన్నాయంటూ మణిరంగస్వామి చెప్పగా, సీసీఎస్‌లో వాహనాలు పార్కింగ్ చేసే చోటికి రమ్మని, డబ్బులున్న బ్యాగుని తీసుకున్నాడు. అనంతరం తనవైపు వస్తున్న ఏసీబీ అధికారులను గమనించిన నిందితుడు, డబ్బుల బ్యాగును అక్కడే వదిలేసి ఏమి ఎరుగనట్టు సీసీఎస్ ఎదురుగా ఉన్న గుడివైపునకు పరుగు తీశాడు. ఈ తతంగమంతా గమనించిన ఏసీబీ అధికారులు, పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడు సుధాకర్‌ని నాంపల్లికోర్టులో ప్రవేశపెట్టారు.

# రాష్ట్రాన్ని కెసిఆర్ దివాలా తీయించారు?

## కాంగ్రెస్ సీనియర్ నేత సతీష్ మాదిగ

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని మాజీ సిఎం కెసిఆర్ దివాళా తీయించారని కాంగ్రెస్ సీనియర్ నేత సతీష్ మాదిగ అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. పది సంవత్సరాలు తెలంగాణాను బిఆర్ఎస్ నాయకులు పాలించారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మీద అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు. బాల్కా సుమన్ అవాకులు చెవాకులు వెళ్లగక్కుతున్నారన్నారు.

ఏపిలో చంద్ర బాబు ప్రమాణ స్వీకారం చేయగానే రేవంత్, చంద్రబాబు ములాఖత్ అయ్యారన్నారు. తెలంగాణను ఆంధ్రాకు అప్పజెపుతున్నారంటూ విమర్శిస్తున్నారన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పని ఖతం అయిందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం కమిషన్‌ల కోసం లాకమిషన్ వేస్తున్నారని పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడటం ఎంత వరకు సమంజసం అన్నారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ ప్లాంట్‌కు టెండర్లు లేకుండా పనులు అప్పజెప్పింది మీరు కాదా అన్నారు. కాళేశ్వరం కట్టిన యేడాదికే కూలిపోయిందన్నారు. కెసిఆర్ కమిషన్‌లకు ఆశపడి ఏడున్నర లక్షలు అప్పులు చేశారని, రాష్ట్రాన్ని అప్పుల కుప్పలోకి రాష్ట్రాన్ని నెట్టారన్నారు.

# కెసిఆర్‌పై ఇడి కేసు నమోదు

## మాజీ సిఎం, హరీశ్, వెంకట్రామిరెడ్డికి ముందుంది మొసళ్ల పండుగ

## మెదక్ ఎంపి రఘునందన్‌రావు

**సంగారెడ్డి బ్యూరో, జూన్ 13, ప్రభాతవార్త:** మాజీ సీఎం కేసీఆర్‌పై మెదక్ ఎంపీ రఘునందన్‌రావు సంచనల వాఖ్యలు చేశారు. కొద్దిసేపటి క్రితం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈడీ వచ్చిందని, కేసు నమోదు చేసిందని చెప్పారు. హరీష్‌రావు, వెంకట్రామిరెడ్డిలతో పాటు కేసీఆర్‌లకు కొకడైల్ ఫెస్టివల్ ఉన్నట్లు చెప్పారు. మెదక్ ఎంపీగా గెలిచిన రఘునందన్‌రావుకు బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన విజయోత్సవ సన్మానం కార్యక్రమం స్థానిక సాయి బాలాజీ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్‌రావు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ పాపం పండిందని చెప్పారు. కొద్దిసేపటి క్రితం ఈడీ వచ్చిందని, కేసు కూడాన మోదు చేసినట్లు చెప్పారు. ఉద్యమకారులకు టిక్కెట్ ఇవ్వకుండా ఎకరాకు వంద కోట్లు పెట్టి కొనుగోలు చేసిన వెంకట్రామిరెడ్డికి టిక్కెట్ ఇచ్చి ఉద్యమకారుల పాపం పుట్టడం వల్లే ఈడీ కేసులు అవుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్‌తో పాటు మాజీ మంత్రి హశ్‌రావు, వెంకట్రామి రెడ్డిలకు సైతం మునుముందు ముసళ్ల పండుగ ఉందని హెచ్చరించారు. దుబ్బాక అసెంబ్లీ ఎన్నికల్లో దెబ్బకొట్టామని సంబరపడ్డారని, కానీ హరీష్‌రావు ఉండే చోటికి ఎస్కార్ట్ వాహనంలో వస్తారని ఊహించలేదని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో సైతం ముందు ఆరు, మూడు అడుగుల నేతలు న్నారని, వందల కోట్లు పంచే వారి ముందు గెలుస్తావా అని కార్యకర్తలు ఆందోళన చెందారని, కానీ రెండు వందల కోట్లు పంచినా వెంకట్రామిరెడ్డికి ప్రజలు ఓట్లు వేయరని చెప్పానని అన్నారు. మోడీకి గిఫ్ట్‌గా మెదక్ ఎంపీ సీటు ఇస్తామని చెప్పార. ఇలాగే ఇచ్చారని చెప్పారు. దుర్గమ్మ సాక్షిగా చెబుతున్న మీ అడుగులో అడుగునై ఉంటా అని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. జనం గుండెలు గెలిచామని, అందుకే ఎన్నికల్లో గెలిచామని చెప్పారు. తన గెలుపులో ప్రధానంగా బూత్ స్థాయిలో వారి సేవలు గొప్పవని, నా గెలుపు వారిదేనని చెప్పారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న సమస్యలు అనేకం నేతలు తన దృష్టికి తెచ్చారని, వాటన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలమైన శక్తిగా మారాలంటే నేతలు ఇప్పటి నుంచి శ్రమించాలని, వారి గెలుపు కోసం తాను వచ్చి ప్రచారం చేస్తానని చెప్పారు. అంతకు ముందు మెదక్‌లోని పంచముఖి, కుచాద్రి వెంకటేశ్వరాస్వామి, ముత్తాయికోట సిద్దిరాముశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పట్టణంలోని భారీ మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నేతలు, వ్యాపారులు, ఎమ్మార్పీఎస్ నేతలు ఎంపీ రఘునందన్‌రావును ఘనగా శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పరిణిత, ఎక్కలదేవి మధు, నరసింగరావు, పంజా విజయ్, సుభాష్‌చంద్రగౌడ్, నందారెడ్డి, ఎంఎల్ఎన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఉమ, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు వీణ, నాయిని ప్రసాద్, నరేందర్‌లతో పాటు మండల పార్టీ అధ్యక్షులు, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

# పూర్తి బడ్జెట్ ప్రతిపాదనలు షురూ

## 18 నుండి జూలై 1 వరకు శాఖలవారీగా చర్చలు

## 2024-25 ఆర్థిక సంవత్సర అంచనాలపై ఆర్థిక శాఖ కసరత్తు

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త :** ప్రస్తుత 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్ర పూర్తి స్థాయి అంచనా బడ్జెట్ ప్రతిపాదనలపై ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. పూర్తి స్థాయి బడ్జెట్ రూపకల్పనలో భాగంగా ఇప్పటికే అన్ని శాఖల నుండి ప్రతిపాదనలను సమర్పించాలని ఆర్థిక శాఖ ఇటీవల నోట్ పెట్టింది. ఇందుకుగాను ఈ నెల 12వ తేదీ నుండి 15వ తేదీ వరకూ ఆర్థిక శాఖ పోర్టల్‌లో సంబంధిత శాఖలు తమ ప్రతిపాదనలను పొందుపరచాల్సి ఉంటుంది. ఆయా శాఖల సచివాలయ పరిపాలనా విభాగ అధికారులు ఆ ప్రతిపాదనలను పరిశీలించి, అభిప్రాయాలతో 18వ తేదీ కల్లా ఆర్థిక శాఖకు పంపాల్సి ఉంటుంది. మరోపక్క ఈ ప్రతిపాదనల ఆధారంగా బడ్జెట్ తయారీ కోసం అదే రోజు అంటే ఈ నెల 18వ తేదీ నుండి శాఖల వారీగా సన్నాహక సమావేశాలు జరపాలని నిర్ణయించింది. ఇందులో భాగం ఈ నెల 18వ తేదీన వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల నుండి వచ్చిన ప్రతిపాదనలపై చర్చ జరుగుతుంది. అలాగే 21వ తేదీన రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ, పంచాయితీరాజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం, వైద్య, ఆరోగ్య శాఖల సమావేశం ఉంటుంది. 22వ తేదీన రోడ్లు, భవనాల శాఖ, సినిమాటోగ్రఫీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, పరిశ్రమల శాఖల పద్దుల ప్రతిపాదనలపై చర్చిస్తారు. 26వ తేదీన నీటిపారుదల, పౌరసరఫరాలు, అటవీ, దేవాదాయ శాఖల సమావేశం, 27వ తేదీన రవాణా, బిసి సంక్షేమం, ఎక్సైజ్, పర్యాటక శాఖల ప్రతిపాదనలపై సమాలోచనలు చేయనున్నారు. ఇక ముఖ్యమంత్రి వద్ద ఉన్న శాఖలకు చెందిన ప్రతిపాదనలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఈ నెల 28వ తేదీ నుండి జూలై 1వ తేదీ వరకూ చర్చ జరుగుతుంది. ఈ సమావేశాలకు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క హాజరై, సంబంధిత శాఖల మంత్రులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, అధికారులతో భేటీ కానున్నారు. ఆయా శాఖల పరిధిలోని పథకాల వ్యయానికి అవసరమైన నిధుల ప్రతిపాదనలపై చర్చించనున్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వ ప్రాధాన్యాలను దృష్టిలో ఉచుకుని కొత్త పథకాలకు అయ్యే ఖర్చుల వివరాలను ప్రత్యేకంగా రూపొందించాలని ఆర్థిక శాఖ అధికారులు స్పష్టం చేశారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి సంబంధించి ఆయా శాఖల పనితీరు సూచికల ఆధారంగా నిర్దేశించిన లక్ష్యాల వివరాలను ఇవ్వాలని స్పష్టం చేశారు.



# శాఖలపై మల్లగుల్లాలు

**● ఇంకా కొలిక్కిరాని కసరత్తు ● ఎపిఉపముఖ్యమంత్రిగా పవన్ ఖాయం ● స్పీకర్‌గా జనసేన ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్ ప్రస్తావన ● నాదెండ్లకు పౌరసరఫరాలు ఇచ్చే సూచన**

**విజయవాడ,జూన్13, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ మంత్రులకు శాఖల కేటాయింపు ఇంకా కసరత్తు జరుగుతునే ఉంది., మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన 24మంది మినిస్టర్స్‌కు సిఎం చంద్రబాబు శాఖలను కేటాయించాల్సి ఉంది, ఆయన తిరుమల స్వామివారి దర్శనం చేసుకుని విజయవాడ చేరుకున్నారు.అక్కడ శ్రీకనకదుర్గమ్మ వారిని దర్శించుకుని ఉండవల్లిలోని తన నివాసగృహంలో మంత్రుల శాఖలపై కసరత్తు చేసారు. అయితే ఒక కొలిక్కిరాలేదు.ఈ రాత్రిగాని శుక్రవారం ఉదయంగాని మంత్రుల శాఖలు ప్రకటిస్తామని చంద్రబాబు ప్రకటించారు.మంత్రుల అబీష్టం, వారి సామర్థ్యాన్ని బట్టి శాఖలు కేటాయిస్తామని ఇప్పటికే చంద్రబాబు చేసారు.ఈ క్రమంలో మంత్రి పదవులపై భాగస్వామ్య పక్షాలతో ఆయన అవగాహనకు వచ్చారంటున్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రిత్వశాఖతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు చంద్రబాబు అవకాశం ఇచ్చినట్టు సమాచారం ఇచ్చారు.కందుల దుర్గేష్‌కు సినిమాటోగ్రఫీ శాఖ,నాదెండ్ల మనోహర్‌కు పౌరసరఫరాలశాఖ కేటాయిస్తారన్నది స్పష్టమైంది.ఇక అసెంబ్లీ స్వీకరుగా జనసేన అవనిగడ్డ అభ్యర్థి డాక్టర్ మండలి బుద్ధప్రసాద్‌కు సభాపతి అవకాశం దక్కుతుందంటున్నారు. ప్రస్తుతం హోంశాఖ/ఆర్థిక మంత్రిత్వశాఖలకు అచ్చెన్ననాయుడు, ఐటీశాఖ నారా లోకేష్ కేటాయించే అవకావం ఉంది. వైద్య ఆరోగ్యశాఖ సిఎం చంద్రబాబు తన దగ్గర ఉంచుకునే వీలుంది. పురపాలక శాఖకు ఆనం నారాయణరెడ్డి, ఇరిగేషన్‌కు సంబంధించ పార్థసారధికి, పశు సంవర్ధకశాఖ కొల్లు రవీంద్రకు వంగలపూడి అనితకు స్త్రీ శిశుసంక్షేమశాఖలు కేటాయించే అవకాశం ఉంది.

**'అయిదేళ్ల తర్వాత మిమ్మల్ని కలిశాం'**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం 4.41 గంటలకు సచివాలయంలో తన ఛాంబర్‌లో బాధ్యతలు చేపట్టారు. ఎన్నికల హామీలపై తొలిసంతకాలు పెట్టారు. అనంతరం ఇంటికి వెళుతున్న చంద్రబాబు నాయుడు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద మీడియా ప్రతినిధులను చూసి కారు ఆపారు.. కారు దిగి ముందుకు వచ్చి మీడియా ప్రతినిధులను స్వయంగా పలకరించారు. సీనియర్ రిపోర్టర్లను పేర్లతో పలకించి ఎలా ఉన్నారు. ఏం చేస్తున్నారు అని ఆప్యాయంగా అడిగారు. 5 ఏళ్ల తర్వాత తాము సిఎంను కలిశామని, స్వేచ్ఛగా దగ్గరకు వచ్చి మాట్లాడుతున్నామని మీడియా ప్రతినిధులు బదులిచ్చారు.

రాష్ట్ర పరిపాలనా కేంద్రమైన సచివాలయంలో ఉండే తాము గత అయిదేళ్లగా సిఎంను కనీసం కలవలేకపోయామని, పాలనా అంశాలపై కూడా మాట్లాడలేదని రిపోర్టర్లు అభిప్రాయం వ్యక్తం చేశారు. సచివాలయంలో వార్తలు కవర్ చేసి తాము 5ఏళ్ల తర్వాత సిఎంను కలిశామని నవ్వుతూ అన్నారు.

ఇకనుంచి మీకు చాలా పని ఉంటుంది అంటూ సిఎం వారితో అన్నారు. పాలనలో సమూల మార్పు ఉంటుందని, అన్ని చోట్లా మార్పు ఉండబోతుందని సిఎం మీడియా ప్రతినిధులతో వ్యాఖ్యానించారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన మీడియా ప్రతినిధులకు సిఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. మళ్లీ కలుద్దాం అంటూ ఉండవల్లి నివాసానికి వెళ్లారు.

# అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లు బిఆర్ఎస్ నేతలు

## టిపిసిసి అధికార ప్రతినిధి భవానీరెడ్డి

**హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:** అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లు బిఆర్ఎస్ నేతలు అని టిపిసిసి అధికార ప్రతినిధి భవానీరెడ్డి అన్నారు. గురువారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రులు హరీష్‌రావు, జగదీశ్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో అవినీతి జరగలేదని సుద్ద పూసల్లా మాట్లాడుతున్నార న్నారు. స్వయానా అప్పటి అదికారులే విచారణలో కెసిఆర్ చెప్పితేనే చేసినం అన్నారు. ఏం చేయనప్పుడు విచారణకు ఎందుకు హాజరు కావడం లేదని, ఎందుకు వాయిదాలు అడుతున్నారన్నారు. కెటిఆర్, కవిత, కెసిఆర్ అందరూ ఫోన్ ట్యాపింగ్‌లో భాగస్వాములే అన్నారు. కాళేశ్వరం నుంచి మొదలు పెడితే కార్ రేసింగ్ వరకు అన్నింటిలో మీ అవినీతి బయట పడిందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోతే మమ్మల్ని ప్రజలు నిలదీస్తారన్నారు. కానీ మరు చేసిన అవినీతి మేము వెలికి తీసే వరకు మిమ్మల్ని వదిలేది లేదు అన్నారు. ప్రభుత్వ శాఖలు అన్ని అద్భుతంగా పనిచేస్తున్నాయన్నారు. విద్యుత్ కొనుగోలులో జస్టిస్ నర్సింహారెడ్డి కమిటీ కెసిఆర్‌కు నోటీలు ఇచ్చి విచారణకు పిలిస్తే గడువు ఎందుకు అడుగుతున్నారని ప్రశ్నించారు.


**దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ**
(తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ)
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన-01/2024-25

కొత్త స్పెసిఫికేషన్ నంబర్ 40/24-25, 41/24-25, 42/24-25, 43/24-25, (SC కొరకు రిజర్వ్) 44/24-25, 45/24-25, 46/24-25, (ST కొరకు రిజర్వ్) 47/24-25, 48/24-25, (SC కొరకు రిజర్వ్), 49/24-25, 50/24-25, స్పెసిఫికేషన్ నంబర్ 18/23-24, 23/23-24 యొక్క రీకాల్స్ మరియు మొదటి విస్తరణ 39/23-24 యొక్క CGM/OP /గ్రామీణ జోన్ ఈ క్రింది విధంగా:- **వివరాలు:** కొత్త స్పెసిఫికేషన్ నంబర్ 40/24-25, 41/24-25, 42/24-25, 43/24-25, (SC కొరకు రిజర్వ్) 44/24-25, 45/24-25, 46/24-25, (ST కొరకు రిజర్వ్) 47/24-25, 48/24-25, (SC కొరకు రిజర్వ్), 49/24-25, 50/24-25, రీకాల్ స్పెసిఫికేషన్ నంబర్ 18/23-24 యొక్క CGM/OP/గ్రామీణ జోన్ ఈ క్రింది విధంగా:- 1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 15.06.2024 14.00 గం. నుండి 2. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ, సమయం ఆన్‌లైన్: 28.06.2024 14.00 గం. వరకు. 3. బిడ్ దాఖలు చివరి తేదీ, సమయం: 28.06.2024 14.30 గం. వరకు. 4. DDలు/BGలుతోసహా హార్డ్ కాపీలకు చివరి తేదీ, సమయం: 29.06.2024 14.00 గం. వద్ద, 5. టెక్నికల్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 29.06.2024 15.00 గం. వద్ద, 6. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 05.07.2024 15.00 గం. వద్ద. వివరాలు: CGM/OP/గ్రామీణ జోన్ యొక్క 39/23-24 యొక్క మొదటి విస్తరణ ఈ విధంగా:- 1. బిడ్ డౌన్‌లోడ్ ప్రారంభం: 15.06.2024 14.00 గం. నుండి, 2. బిడ్ డౌన్‌లోడ్ ముగింపు తేదీ, సమయం ఆన్‌లైన్: 24.06.2024 14.00 గం. వరకు. 3. బిడ్ దాఖలు చివరి తేదీ, సమయం: 24.06.2024 14.30 గం. వరకు. 4. DDలు/BGలుతోసహా హార్డ్ కాపీలకు చివరి తేదీ, సమయం: 25.06.2024 14.00 గం. వద్ద. 5. టెక్నికల్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 25.06.2024 15.00 గం. వద్ద, 6. ప్రైస్ బిడ్ తెరుచు తేదీ, సమయం: 01.07.2024 15.00 గం. వద్ద. తదుపరి వివరాలకు www.tender.telangana.gov.in మరియు www.tgsouthernpower.org దర్శించండి. మరియు CGM/OP/గ్రామీణ జోన్, గగన్ విహార్, నాంపల్లి, హైదరాబాద్ యొక్క కార్యాలయం సంప్రదించండి. ఫోన్ నం.040-29301311.

సం/- చీఫ్ జనరల్ మేనేజర్, ఆపరేషన్, రూరల్ జోన్, TGSPDCL, గగన్ విహార్, నాంపల్లి, హైదరాబాద్

DIPR.No.545-PP/CL/Advt/1/2024-25, తేది: 13.06.2024



**తెలంగాణ ప్రభుత్వం**
**టెండర్ ప్రకటన**
**మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాలు జగిత్యాల జిల్లా**

Rc.No.A1/Tenders/2024-25. తేది: 13.06.2024

మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యాలయాలు సంస్థ హైదరాబాద్ గారి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా నందు నడపబడుతున్న (08) గురుకుల విద్యాలయాలకు.

1. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం బాలుర పాఠశాల సింగరావుపేట (560)
2. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం బాలుర పాఠశాల స్తంభంపల్లి వెలుగటూరు (560)
3. మహాత్మ గురుకుల విద్యాలయం బాలికల చిట్టాపూర్ మెట్ల మెట్పల్లి (560)
4. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం బాలికల పెగడపల్లి జగిత్యాల (560)
5. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం లక్ష్మీపూర్ జగిత్యాల (560)
6. గురుకుల మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం బీర్పూర్ ఎట్ మెట్పల్లి (560)
7. మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల విద్యాలయం బాలుర మెట్పల్లి (400)
8. డిగ్రీ కాలేజ్ జగిత్యాల్ (480)

2024-25 సంవత్సరానికిగాను వసతి గృహ నిర్వహణకు ఈ క్రింద తెలుపబడిన వస్తువులను సరఫరా చేయుటకు విడివిడిగా సీల్డ్ టెండర్లను కోరడమైనది.

| క్ర.సం. | టెండర్ నేమ్ | టెండర్ ధర | ఈ ఎండి ధర |
|---|---|---|---|
| 1. | కిరాణం సరుకులు | 2000/- | 1,50,000 |
| 2. | వెజిటేబుల్స్ | 1000/- | 30,000 |
| 3. | చికెన్, మటన్ | 1000/- | 30,000 |
| 4. | పండ్లు | 1000/- | 25,000 |
| 5. | క్యాటరింగ్ | 1000/- | 75,000 |
| 6. | బార్బర్ | 500 | 5000 |
| 7. | ఎగ్స్ | 1000/- | 30,000 |

1. టెండర్ ఫార్మ్‌ను పొందుటకు డి.డి.ని ప్రిన్సిపల్ ఎంజెపిటిబిసిడబ్ల్యు ఆర్ఎస్ బాయ్స్ ఐలాపూర్ పేరుపై ఎస్బిఐ కోరుట్ల బ్యాంకులో చెల్లుబాటు అగునట్లు తీసుకోవలెను. 2. ఈ.ఎం.డి. ప్రతి పాఠశాలకు విడివిడిగా టెండర్ ఫామ్‌తో జతచేయవలెను. 3. ఈ.ఎం.డి డిమాండ్ డి.డి. ప్రతీ పాఠశాల యొక్క స్పెషల్ అధికారి/ప్రిన్సిపల్ పేరు మీదుగా విడిగా తీసుకోవలెను. 4. టెండర్ దరఖాస్తులు లభించు స్థలం మహాత్మ జ్యోతిరావుబాపులే తెలంగాణ వెనుకబడిన విద్యాలయం (బాలుర) బీర్పూర్ ఎట్ మెట్పల్లి జగిత్యాల్. 5. టెండర్ దరఖాస్తు విక్రయ తేదీలు 14.06.2024 నుండి 20.6.2024 వరకు పని దినాలలో పొందవచ్చు. 6. నింపిన దరఖాస్తులు తీసుకొనుటకు చివరి తేది: 20.06.2024 సాయంత్రం 4 గంటల వరకు. 7. టెండర్ ఫారములు తెరుచు తేది: 21.06.2024 అడిషనల్ కలెక్టర్‌గారి కార్యాలయంలో సీల్డ్ టెండర్ ఫారంను తెరుచబడును. నోట్: ఇట్టి టెండర్ రద్దు పరచుటకు మరియు తేదీల మార్పులు చేయుటకు పూర్తి అధికారము అదనపు కలెక్టర్/డిపిసి జగిత్యాల గారికి గలవు. మిగతా విషయములకు కన్వీనర్ ఎంజెపిటిబిసి డబ్ల్యూ ఆర్ బీర్పూర్ ఎట్ మెట్పల్లిగారిని సంప్రదించగలరు.

సం/-. జి.సంతోషి కన్వీనర్ ప్రిన్సిపల్ MJPTBCWRS (బాయ్స్) బీర్పూర్ ఎట్ మెట్పల్లి సెల్ నెం.9154102657

సం/-. శ్రీయుత అదనపు కలెక్టర్ మరియు డి.పి.సి జగిత్యాల జిల్లా.

DIPR.No.527-PP/CL/Advt/1/2024-25 తేది: 13.06.2024


# నెదర్లాండ్స్‌పై బంగ్లాదేశ్ విక్టరీ



## 25 పరుగుల తేడాతో నెదర్లాండ్స్ ఓటమి

**కింగ్స్‌టౌన్, జూన్ 13:** టి20 ప్రపంచకప్ 2024లో భాగంగా గ్రూప్ డిలో బంగ్లాదేశ్‌తో జరిగిన నెదర్లాండ్స్ జరిగిన మ్యాచ్‌లో బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. చివరివరకూ పోరాడినప్పటికీ చివరి రెండు ఓవర్లలో నెదర్లాండ్స్ జట్టు తన ప్రతిభను చూపించలేకపోయింది. ఒకరిద్దరు మినహా ఇతర బ్యాటర్లు పెవిలియన్‌కు క్యూకట్టారు. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్లు నష్టపోయి 134 పరుగులు మాత్రమే చేయగలిగింది దీనితో బంగ్లాదేశ్ 25 పరుగుల తేడాతో విక్టరీ నమోదుచేసింది. బంగ్లా జట్టులో షకీబ్ ఆల్‌హసన్ 64 రుగులుచేసాడు. 46 బంతుల్లో తొమ్మిదిఫోర్లుకూడా సాధించి అర్ధశతకం బాదాడు. తాంజిద్ హసన్ 26 బంతుల్లో 35పరుగులుచేసాడు.

ఐదుఫోర్లు ఒకసిక్స్‌కూడా సాధించాడు. మహ్మదుల్లా 21 బంతుల్లో రెండుఫోర్లు, రెండు సిక్స్‌లతో 25 పరుగులుచేసి పర్వాలేదనిపించాడు. నజ్ముల్ హొస్సెన్‌శాంటో ఒకటి, లిట్టన్‌దాస్ ఒకటి, హృదయ్ తౌహిద్ తొమ్మిది పరుగులుచేసి పూర్తిగా నిరాశపరిచారు. జాకేర్ ఆలీ ఏడు బంతుల్లో మూడుఫోర్లుచేసి 14 పరుగులుసాధించి నాటౌట్‌గా నిలిచాడు. నెదర్లాండ్స్ బౌలర్లలో ఆర్యన్‌దత్ వాన్ మెకెరన్ రెండేసి వికెట్లు తీసారు. టిమ్‌ప్రింగిల్‌కు ఒక వికెట్ దక్కింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన నెదర్లాండ్స్‌జట్టు ఏడు వికెట్ల నష్టానికి 127 పరుగులుచేసింది. ఐదు బంతుల్లో 33 పరుగులు అవసరమని భావించిన నెదర్లాండ్స్ ధీటుగా వ్యూహాత్మకంగాను,ప్రతిష్టాకరంగా ఆడినప్పటికీ ఫలితం లేకపోయింది. ఎనిమిది వికెట్ల నష్టానికి 134 పరుగులవద్దనే నిలిచిపోయింది. చివరిగా ఒకే ఒక్క బంతి మిగిలి ఉంది. ఈ ఒక్కబంతితోనే విజయం సాధించడం అసాధ్యం అని కూడా తేలిపోయింది. 25 పరుగుల తేడాతో చివరకు నెదర్లాండ్స్‌పై బంగ్లాదేశ్ విజయం సాధించింది.

